క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన



వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు కాలనీలో బుధవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు తెలుపాలని సూచించారు.

బియ్యం అందజేత



వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన మొడెం కృష్ణయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు. దేవయ్య, కృష్ణబాబు, కుమారి, బూలక్ష్మి, ఆదినారాయణ, నాగేశ్వరరావు, బాబూరావు, రవీందర్ ఉన్నారు.

ఆట వస్తువుల పంపిణీ



వాజేడు: మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలో బుధవారం యువతకు ఆట వస్తువులను సర్పంచ్ జెజ్జరి మేనక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీ బాల్ కిట్లను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఎస్ తాడ్వాయి: వర్షాలపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తుపాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. వాగులు పొంగిపొర్లితే ఎవరు కూడా దాటే ప్రయత్నాలు చేయొద్దన్నారు. జంపన్న వాగు పరిసరాల్లోని గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం అజాగ్రత్తగా ఉండరాదని సూచించారు.

రాజీనామా

చిట్యాల: మండలంలోని నైన్‌పాక శ్రీలక్ష్మీనరసింహస్వామి (నాపాక) ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వరంగల్‌కు రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు కమిటీ చైర్మన్ బీరవోలు రాంరెడ్డి, కమిటీ సభ్యులు దుద్దికూరి పుష్పలత, పెండెల రజిత, బిక్కునూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనులపై సమీక్ష



పలిమెల: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి ఉపాధిహామీ పనులపై మండల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో ప్రతి రోజు 30 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించాలని ఆదేశించారు. అలాగే అన్ని గ్రామాల్లో కొత్తగా నర్సరీలు ఏర్పాటు చేసేందుకు ఎర్ర మట్టి తొలగించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఏపీఓ సునీత, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రశాంత్, సాంబశివుడు, పంచాయతీ సెక్రెటరీలు శ్రీధర్, మధన్, వినయ్, పీటర్‌పాల్, సాల్మన్, సీఓ షారూఖ్ ఖాన్ పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న చాంద్‌పాషా

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని చిన్న కోడేపాక గ్రామానికి చెందిన మహ్మద్ చాంద్ పాషా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చిన్న కోడేపాక గ్రామంలోని హనుమాన్ టెంపుల్‌లో మొక్కుకున్నాడు. ఈ మేరకు అధికారంలోకి రావడంతో బుధవారం మొక్కులు చెల్లించుకున్నాడు. గతంలో 2004లో కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు ఇలానే మొక్కు చెల్లించుకున్నాడు.

మహోన్నత వ్యక్తి అంబేడ్కర్



మంగపేట: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకుల బృందం

ములుగు రూరల్: బడుగుబలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాల్పడిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యం బతికిఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, గండె శ్రీనివాస్, నద్దునూరి రమేష్, జన్ను రవి, వంగ రవి, ఓంప్రకాశ్, బోడ రఘు, సతీష్, ఓరుగంటి అనిల్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ వర్ధంతిని ప్రిన్సిపాల్ వెంకటయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అధ్యాపకులు రేణుకాదేవి, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, అనిల్‌కుమార్, రవీంద్రనాయక్, శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన, రికార్డు అసిస్టెంట్ దేవదాస్, అటెండర్ లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: మండలం కేంద్రంతో పాటు కాటాపూర్‌లో అంబేడ్కర్ వర్ధంతిని అంబేడ్కర్ సంఘం నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం సీనియర్ నాయకుడు నర్సయ్య, గంగెల్లి విజయ్, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీపతి, పుల్లూరి నర్సింహ, బండరి చంద్రయ్య, ప్రేమ్‌కుమార్, యేసుబాబు, పురుషోత్తం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న భిక్షపతి



వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిడెం యామిలి ఆధ్వర్యంలో బుధవారం అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ దేవర కొండ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సిబ్బంది తాటి శ్రీను, సుందర్రావ్, బుచ్చిబాబు, రంజిత్, లక్ష్మణరావు ఉన్నారు.

వాజేడు: అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం మండల పరిధిలోని వాజేడు, పేరూరు గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ హాస్టల్ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచిపెట్టారు.



ఎస్ఎస్ తాడ్వాయిలో..



వాజేడులో..



వాజేడు: పేరూరులో..

ముంపు ప్రాంతాల పరిశీలన



వెంకటాపురం(కె): పెంకవాగును పరిశీలిస్తున్న అధికారులు



వాజేడు: ముంపునకు గురయ్యే రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

వాజేడు: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాలను బుధవారం మండల ప్రత్యేకాధికారి సర్ధార్ సింగ్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ పరిశీలించారు. మండల పరిధిలోని టేకులగూడెం గ్రామ చివరన ఉన్న గోదావరి ముంపునకు గురయ్యే ఛత్తీస్‌గఢ్, తెలంగాణ 163 నంబర్ జాతీయ రహదారిని చూశారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి సూచించారు.

వెంకటాపురం(కె): మండలంలో మిచాంగ్ తుపాన్ ప్రభావం పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రత్యేక అధికారి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆలుబాక, పెంకవాగు, జిన్నెలవాగు తిప్పాపురం గ్రామల్లో తుపాన్ ప్రభావం వల్ల నష్టాన్ని పరిశీలించారు. తుపాన్ ప్రభావం మండలంలో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ అడ్డూరి బాబు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నియంతృత్వ పాలనతోనే ఓటమి

భూపాలపల్లి రూరల్: నియంతృత్వ, కుటుంబ, అవినీతి పాలనతోనే బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలయిందని ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం బాతాల రాజు భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, రైతు స్వరాజ వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య, ఉత్తర తెలంగాణ మాల సంఘాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడారు. అసెంబ్లీకి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ ప్రజలు తిరస్కరించడంపై ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రశ్నించే గొంతులపై కొనసాగిస్తున్న అప్రకటిత నిషేధాన్ని, నిర్బంధాన్ని వెంటనే ఎత్తివేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, శ్రీధర్, అక్కల బాపు, రాదండి దేవేందర్,మారేపల్లి మల్లేష్ తదితరప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ముమ్మరంగా పోలీసు తనిఖీలు



కారును సోదా చేస్తున్న వాజేడు పోలీసులు



కారును సోదా చేస్తున్న పేరూరు పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని 163 నంబర్ జాతీయ రహదారిపై వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు, పేరూరు ఎస్సై రమేష్ సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో బుధవారం వాహన తనిఖీలను నిర్వహించారు. వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్, మొరుమూరు కాలనీ వద్ద ప్రతీ వాహనాన్ని చేశారు. వాహనాల్లోని వస్తువులను, బ్యాగులను సోదాలు చేశారు. పేరూరు ఎస్సై రమేష్ కృష్ణాపురం వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

ఇష్టారాజ్యంగా మద్యం మాఫియా

గోవిందరావుపేట: షాపుల లైసెన్స్ యజమానులను అడ్డం పెట్టుకోని కొంత మంది మద్యం మాఫియా గ్యాంగ్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని జాతీయ ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం అధ్యక్షుడు ముద్దబోయిన రవి ఆరోపించారు. పస్రా షాపు నంబరు 2 గెజిట్ నంబరు 50 వద్ద పస్రా స్థానిక నిరుద్యోగ ఆదివాసీ యువకులతో బుధవారం సుమారు గంట సేపు రవి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఆదివాసీలకు కేటాయించిన మద్యం షాపులను వారికి నిర్వహించే స్తోమత లేకపోవడంతో కొంత మంది ఆర్థిక బలంతో తీసుకుని బీనామి పేర్ల మీద సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఆదివాసీలకు కేటాయించిన మద్యం షాపుల్లో కనీస వేతనంతో కూడిన జీతంతో ఆదివాసీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. షాపుల లైసెన్స్ యజమానులను అడ్డం పెట్టుకోని ఇష్టారాజ్యంగా మద్యం మాఫియా గ్యాంగ్ వ్యవహరిస్తున్నారని వీరిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, ఎస్పీకి, ఎక్సైజ్ కమిషనర్ హైదరాబాద్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన యువకులు గోంది సతీష్, రాజు, సుమంత్, సిద్ధూ, దినేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆదివాసీ యువకులు

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

రేగొండ: భాగిర్థిపేట ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు రేవూరి అనిత రెడ్డి ఆధ్వర్యంలో అబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సంతోష్, చిట్టిబాబు, దీపక్, అనిల్, నరేష్ పాఠశాల స్టాఫ్ సెక్రటరీ రాజయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, రాజు, భాగ్యలక్ష్మి, మురళి, అనురాధ, సూదం సాంబమూర్తి, సనత్ కుమార్, రమేష్, సరిత, చంద్రమౌళి, రఘు తదితరులు పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

ధాన్యంపై పరదాలు కప్పుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సుధీర్‌కుమార్

మహదేవపూర్: వర్షం కురుస్తున్నందున ధాన్యం రాశులపై రైతులు పరదాలు కప్పుకోవాలని డీఎల్‌పీఓ సుధీర్ కుమార్ అన్నారు. మండలంలోని బొమ్మపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎల్‌పీఓ బుధవారం సందర్శించి మాట్లాడారు. తుపాను వల్ల వర్షలు కురుస్తున్నాయని, రైతులు ధాన్యంపై టార్పాలీన్‌లను కప్పి ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో ఆగమాగం



వాజేడు: తోటలో నిలిచిన నీటిని తొలగిస్తున్న రైతులు



ఏటూరునాగారం: ఇంజన్లతో నీటిని ఎత్తిపోస్తున్న రైతులు

వెంకటాపురం(కె): మండలంలో అకాల వర్షానికి రైతులు ఆగమాగం అవుతున్నారు. మిచాంగ్ తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షానికి వరి, మిర్చి పంటలు దెబ్బతిని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రైతులు రూ.లక్షల పెట్టుబడి పెట్టి పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షలు కురుస్తుండటంతో పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి పంటలోకి వర్షం నీరు వరదలుగా వచ్చి చేరటంతో తోటల్లోకి వచ్చిన నీటిని తొలగించేందుకు రైతులు పంట పొలాల్లో కాలువలను తీసుకుంటున్నారు. కొందరు రైతులు వరి పంట కోసి కల్లాలో ఆరబోసుకున్నారు. మరికొందరు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టుకున్నారు. ఆరబెట్టుకున్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పారు. టార్పాలిన్‌లపై చేరిన వర్షం నీటిని రైతులు బకెట్ల సాయంతో ఎత్తి బయట పోస్తున్నారు.

వాజేడు: మిచాంగ్ తుపాను ప్రభావంతో వాజేడు మండలంలో రైతులు ఆగమాగమయ్యారు. మంగళవరం రాత్రి నుంచి కురిసిన వర్షానికి కోతకు వచ్చిన వరి చేలల్లో నీరు నిలిచింది. కోతలు ఆగిపోయాయి. మిర్చి చేలల్లో వర్షం నీరు నిలువడంతో రైతులు కాలువలు తీసి నీటిని బయటకు పంపే ప్రయత్నాలను చేశారు. మిర్చి తోటల్లోకి మరింత నీరు వస్తే మొక్కలు చని పోతాయని ఆందోళన చెందుతున్నారు.

ఏటూరునాగారం: మిచాంగ్ తుపాన్‌కు ఏజెన్సీలోని మిర్చితోటలు, వరిధాన్యం తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం పండించిన పంట తుపాన్ వల్ల తీవ్ర నష్టం తెచ్చిపెడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలంలోని చిన్నబోయినపల్లి వద్ద ఆరబోసిన వరిధాన్యం తడవడంతో రైతులు వాటిని అరెబెట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ముసురు వల్ల ధాన్యం తడవడం మొలకెత్తే ప్రమాదం ఉండడం వల్ల ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకోవడంతో రైతులు విక్రయించే పరిస్థితిలేక, నిల్వలు చేసుకునే అవకాశం లేక అల్లాడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మిర్చి తోటల్లోకి నీరు చేరడంతో ఇంజన్లను అమర్చి తోటల్లో రెండు ఫీట్ల మేరకు నిల్చిన నీటిని తోడివేస్తున్నారు. పొలంగట్లను తొలగించి నిలిచిన నీరు పోయే విధంగా ఇంటిల్లిపాది సభ్యులు శ్రమిస్తున్నారు.



ఏటూరునాగారం: తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు



వెంకటాపురం(కె): నేలకొరిగిన మిర్చి మొక్కలు



వెంకటాపురం(కె): మిర్చి తోటలో నిలిచిన వర్షపు నీటిని తొలగిస్తున్న రైతు



ఏటూరునాగారం: తడిసిన ధాన్యం



ఏటూరునాగారం: వర్షంతో పడిపోయిన మొక్కలను సరిచేస్తున్న రైతులు



వెంకటాపురం(కె): నేలకొరిగిన జొన్న పంట

ఉమామహేశ్వర ఆలయంలో పడిపూజ

మహదేవపూర్: మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో బుధవారం అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. అయ్యప్ప 18 మెట్లకు పూజ, అభిషేకం, నిర్వహించి అయ్యప్ప స్వాములకు, సాధారణ భక్తులకు అయ్యప్ప మహప్రసాదన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు సుధాకర్, గుడల శ్రీనివాస్, బాలయ్య, భక్తులు పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు